
TITLE CODE: APTEL16281
తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ
సంపుటి : 01 | సంచిక : 217 | ఎడిటర్ : ఎం. రమేష్ | సోమవారం, జులై 08, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## విశాఖ ఉక్కుపై స్థానిక బిజెపి పోరాడాలి

### - కేంద్ర నిర్ణయం అమలు కాకుండా చూడాలి - కార్మిక సంఘాలు, నేతల డిమాండ్

**విశాఖపట్టణం, జులై 07 (పీపుల్స్ మోటివేషన్):-**

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం దూకుడుగా వెళ్తుండగా, అదే స్థాయిలో కార్మికవర్గం ప్రతిఘటన ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది. గత ఐదేళ్లుగ ఆప ఓరాటాలు చేశారు. దీనిని అడ్డుకునేందుకు అన్ని పార్టీలు పోరాటం చేస్తున్నాయి. కార్మిక సంఘాలు ఈ విషయంలో ముందున్నాయి. కేంద్రం కార్యరంగంలోకి దిగకుండా సమిష్టిగా పోరాడాయి. ఇప్పుడు ఎపిలో తెలుగుదేశం అధికారంలోకి రావడంతో పాటు, బిజెపి కూడా భాగస్వామి కావడంతో ఇక బిజెపిపై పెద్ద బాధ్యత ఉంది. ప్రైవేటీకరణ ప్రక్రియ సాఫీగా సాగేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేళ బిజెపి నేతలు దీనిని అడ్డుకోవాలి. ప్రజల ఆందోళనలు పట్టించుకోకుండా ముందుకే వెళ్లాలన్న పట్టుదలతో వెలితే ఎదురుదాడి తప్పక పోవచ్చు. ఈ నేపథ్యంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన స్టీల్‌ప్లాంట్ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళనలను కొనసాగిస్తూనే ఉన్నారు. కేంద్రానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నిరసనలు తెలుపుతున్నారు. మరోవైపు కార్మికుల నిరాహారదీక్షలు సాగుతున్నాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమం వేడెక్కుతోంది. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ఉద్యమంలో భాగంగా పోరాట కమిటీ సమాయత్తమవుతోంది. వేలాది మంది ఉద్యోగులు, కార్మికులతో ర్యాలీ నిర్వహించి తమ నిరసనలు తెలియచేస్తూనే ఉంది. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చేస్తున్న పోరాటాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా సహకరించాలని కార్మికవర్గం కోరుతోంది. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు ఉద్యమం లో పాల్గొనాలని, రాష్ట్రానికి చెందిన ఎంపీలంతా పార్లమెంట్‌లో ఉక్కు ప్రైవేటీకరణ అంశం లెవనెత్తి, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకునే విధంగా ఒత్తిడి తేవాలని పోరాట కమిటీ విజ్ఞప్తి చేసింది. ఉక్కు మంత్రిత్వ శాఖ నిర్ణయాలతో ఉద్యోగులు, కార్మికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఎట్టి పరిస్థితు ల్లోనూ ప్రైవేటీకరణ ను అంగీకరించబోమని నినదించాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రకటన వెలువడిన మరుక్షణం నుంచే ఇక్కడ ఉద్యమం ప్రారంభమయింది. ఉక్కు కార్మిక సంఘాలు, వివిధ అసోసియేషన్లు, అధికారుల సంఘాలు కలసి ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీగా ఏర్పడ్డారు. రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ప్లాంట్ ప్రైవేటీకరణపై పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి చేసిన ప్రకటనతో జాతీయ రహదారి దిగ్బంధం లాంటి కార్యక్రమాలు నిర్వహించిన తమ నిరసన తెలిపారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగు తున్నా కేంద్రం పట్టించుకోకుండా సలహాదారుల ప్రకటన చేయడంతో పోరాట కమిటీ భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తోంది. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోను ఆందోళనలు చేశారు. పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ పోరాటాన్ని మరింత ఉధృతం చేయడానికి రాజకీయ ప్రముఖులను కలిసి మద్దతు కూడగడతామని తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన, ప్రాణత్యాగాలతో ఏర్పడిన



విశాఖ స్టీల్‌ను కేంద్రం తెగనమ్ముతంటేఎలా చూస్తూ ఊరుకుంటారని మండిపడ్డారు. విశాఖ కోసం అవసరమైతే బిజెపి నేతలు పదవులు వదలుకోవాలని సిపిఐ నేత రామకృష్ణ అన్నారు. అప్పుడే విశాఖ ఉక్కును కాపాడుకోగలమని అన్నారు. విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ కాకుండా అడ్డుకునే శక్తి వారికే ఉందని చొరవ తీసుకోవాలని, లేకపోతే పశ్చాత్తాపపడాల్సి వస్తుందని చెప్పారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నోటిఫికేషన్‌ను వెనక్కు తీసుకునేంతవరకు కార్యాచరణ ఉండాల్సిందేనని ఉద్ఘాటించారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యక్ష పోరాటం చేయాలన్నారు.

## హద్దులు దాటొద్దు

**జనసేన పార్టీ క్యాడర్ కు పవన్ కల్యాణ్ వార్నింగ్**

**జనసేన శ్రేణులు ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా మాట్లాడొద్దన్న పవన్**

**జనసేన శ్రేణులన్నీ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని పిలుపు**

**గీత దాటితే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**

జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన పార్టీ శ్రేణులకు గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా, అధికారులను కించపరిచేలా జనసేన నేతలు,




కార్యకర్తలు మాట్లాడరాదని స్పష్టం చేశారు. ఎవరైనా హద్దు దాటితే చర్యలు తప్పవని హెచ్చరించారు. "అభివృద్ధి క్షీణ దశకు చేరి, ప్రభుత్వ వ్యవస్థలన్నీ అస్తవ్యస్తమై ఉన్న స్థితిలో ఏపీ పాలనా పగ్గాలు చేపట్టిన ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి జనసేన శ్రేణులన్నీ వెన్నుదన్నుగా నిలవాలి. పార్టీకి చెందిన ఏ ఒక్కరూ ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా మాట్లాడొద్దు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్న తరుణంలో పార్టీ నియమనిబంధనలు ఉల్లంఘించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జనసేన పార్టీలో ఎవరు మాట్లాడినా, అధికారుల పనితీరును బలహీనపరిచేలా మాట్లాడినా, నిరాధార ఆరోపణలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటాం. అంతేకాదు, ప్రోటోకాల్ కు విరుద్ధంగా అధికారిక సమావేశాల్లో పార్టీ నేతలు కానీ, కార్యకర్తలు కానీ పాల్గొనడం నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుంది. ప్రోటోకాల్ గీత దాటే వారి పైనా చర్యలు ఉంటాయి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## పౌరసరఫరాల అక్రమాలపై నజర్

**పక్కదారి పడుతున్న బియ్యంపై ఆరా**

**హైదరాబాద్, జులై 07 (పీపుల్స్ మోటివేషన్):-**


ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న నిత్యావసర సరకుల అక్రమ రవాణాకు అడుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. వివిధ స్థాయిల్లో కొనసాగుతున్న అక్రమ దందాకు చెక్‌పెట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్టం చేసే పనిలో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ, ప్రైవేట్ గోదాంలను నిరంతరం పరిశీలించి బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలకు ఉపక్రమించారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకున్నా మార్పు రాకుండా అలాగే రవాణా చేస్తే పీడీ యాక్టు కింద కఠిన చర్యలు చేపడతారు. అవసరమైతే రైసుమిల్లర్స్, రవాణా గుత్తే దారులపై చర్యలు తీసుకుంటారు. ప్రస్తుతం పౌరసరఫరాల శాఖకు సంబంధించిన అధికారులు అక్కడక్కడ దాడులు నిర్వహించినప్పటికి పూర్తిస్థాయిలో అక్రమ రవాణా అరికట్టలేక పోతున్నారు. దీంతో అన్ని జిల్లాలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పలు అవినీతి అరోపణలను ఎదుర్కొంటున్న పౌరసరఫరాల




శాఖ పనితీరును మెరుగు పరచడంతో పాటు ఆ వ్యవస్థను పటిష్టం చేసేందుకు కఠిన చర్యలు తీఉకుంటున్నారు. ధాన్యం సేకరణలో రైతుకు కనీస మద్దతు ధర, సీఎంఆర్ పథకం కింద బియ్యానికి మెరుగుపెట్టడం, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు, ఇతర పథకాలకు పౌరసరఫరాల సంస్థ రైసుమిల్లర్ల నుంచి సన్నబియ్యం కొనుగోలు చేస్తోంది. ఏటా సుమారు రూ. 10 వేల కోట్లకు పైగా వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్న శాఖలో అధికారులు, సిబ్బంది కొరతతో పాటు నిర్లక్ష్యంతో వందల కోట్ల రూపాయల సరకులు పక్కదారి పడుతున్నాయి. సరకులను పక్కదారి పట్టిస్తున్న అక్రమదారులను గుర్తించినా స్థానిక అధికారులు వారిపై చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. దీంతో యథేచ్ఛగా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో ఐదు బృందాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటు చేస్తూ పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. రైసుమిల్లుల యాజమానులు, బియ్యం రవాణా గుత్తేదార్లు, చౌక ధరల దుకాణ డీలర్ల అక్రమాలను అరికట్టడమేగాక నాణ్యమైన సరకులను సరఫరా చేయడం కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం గట్టిగా పనిచేస్తోంది. పౌర సరఫరాల విభాగంలో వివిధ స్థాయిలో వాటి పనితీరుపై తనిఖీలు నిర్వహిస్తారు.

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..





పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746

సోమవారం । జులై । 08 । 2024

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation




## నంద్యాల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాజ కుమారి

**నంద్యాల, జులై 07 (పీపుల్స్ మోటివేషన్):-**



ఆదివారం 11.30 గంటలకు నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లో మహానంది దేవస్థానం వేదపండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, ముస్లిం, క్రైస్తవ మత గురువులు ప్రత్యేక ప్రార్థన లు చేశారు. సర్వమత ప్రార్థనల అనంతరం జిల్లా కలెక్టర్ గా రాజకుమారి బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ ఓ పద్మజా, వివిధ శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజ కుమారి మాట్లాడుతూ మంచి జిల్లా, ప్రేమాభిమానం గల జిల్లా ప్రజలు అని ఇక్కడ గతంలో పనిచేసిన అధికారులు తెలిపారని, మంచి నంద్యాల జిల్లా కలెక్టర్ గా నియమించిన ముఖ్యమంత్రి కి, ప్రభుత్వం ఉన్నతాధికారులకు ధన్యవాదములు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకొని కృషి చేస్తానన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా అభివృద్ధికి మీడియా సహకారం అవసరం అన్నారు. ఆదివారం సాయంత్రం శ్రీ కామేశ్వరి సహిత శ్రీ మహానదిశ్వరస్వామి వార్లను కలెక్టర్ రాజ కుమారి దర్శించుకోనున్నారు.

## ఒకే చెట్టుకు రెండు రంగుల మందార పువ్వులు



**నెక్కొండ, జులై 07 (పీపుల్స్ మోటివేషన్):-**

సృష్టిలో ఒక్కొక్క మారు విచిత్రమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి అందులో భాగంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఫనికర గ్రామంలో ఆదివారం విచిత్ర సంఘటన చోటుచేసుకుంది దేసు లక్ష్మణ్ ఇంట్లో మందార చెట్టుకు ఎరుపు రంగు, గోధుమ రంగు తో రెండు పూలు ఒకే కొమ్మకు పూయడంతో గ్రామస్తులు వింతగా చెట్టును చూశారు. విచిత్రం ఏమిటంటే ఆ చెట్టు నిత్యం గోధుమ రంగు పూలే పూస్తుంది. ఈరోజు ఎర్రని మందార పువ్వు పూయడంతో ఇది దేనికి సంకేతమొ అర్థం కాక కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఒకింత ఆందోళనలో ఉన్నారు. మందార చెట్టు పరిసరాలలో వేరే రంగుతో ఉన్న మందార చెట్టు కూడా లేదు ఈ విచిత్ర సంఘటన వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానంలో చెప్పినట్టుగా కలియుగంలో కొన్ని వింతలు సంభవించ నున్నాయని తెలిపారని అందులో ఇది కూడా ఒకటిగా భావిస్తున్న ప్రజలు.

## నూతన స్పెషాలిటీ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, జులై 07 (పీపుల్స్ మోటివేషన్):-**

నర్సంపేట పట్టణంలో వరంగల్ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన అజర స్పెషాలిటీ క్లినిక్ నీ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్లినిక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. ఈ సంధ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి ఆని నర్సంపేట అన్నీ విధాల అభివృద్ధి చెందింది అని ఇలాంటి క్లినిక్ లు ప్రజలకూ అందుబాటులో రావడం సంతోషకరం ఆని అజర హాస్పిటల్ డాక్టర్స్ నీ సిబ్బందిని అభినందించారు. వారి తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బ్రిటన్ ఆర్థిక మంత్రిగా రేచెల్ రీవ్స్..

బ్రిటన్ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం లేబర్ పార్టీ నేత కీర్ స్టార్మర్ ప్రధానిగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఆయన నియామాకానికి కింగ్ చార్లెస్-3 సైతం ఆమోదం తెలిపారు.దీంతో ఆయన వెంటనే తన పని ప్రారంభించారు. పీఎంగా నియామకమైన కాసేపటికే మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. అంతేగాక కేబినెట్ కూర్పులో సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. దేశ చరిత్రలో తొలిసారిగా ఓ మహిళకు ఆర్థిక మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. రాచెల్ రీవ్స్ అనే మహిళను ఆర్థిక మంత్రిగా నియమించారు. దీంతో ఆ పదవి చేపట్టిన దేశంలోనే మొదటి మహిళగా ఆమె రికార్డు సృష్టించారు.

# అక్షర యోధుడు పద్మవిభూషన్ రామోజీరావుకు గుంటూరులో ఘన నివాళులు

### ప్రజాస్వామ్యాన్ని కాపాడిన అక్షరయోధులు రామోజీరావు

### లోక్ సభ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు

**గుంటూరు, జులై 07 (పీపుల్స్ మోటివేషన్):-**







ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్య వైఫల్యాలపై నిరంతరం యుద్ధం చేసి ప్రజావిజయానికి కృషి చేసిన అక్షరయోధులు రామోజీరావు అని నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.ఈనెల 7వ తేదీన గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జన చైతన్య వేదిక మరియు ఠాగూర్ మెమోరియల్ థియేటర్ ట్రస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో అక్షరయోధులు రామోజీరావు సంస్మరణ సభ జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రసంగిస్తూ తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు రామోజీరావు అని,కృష్ణాజిల్లాలోని పెదపారుపూడిలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా స్వయంకృషితో అత్యున్నత స్థాయికి ఎదగడం గర్వకారణమన్నారు.నేటి యువత రామోజీరావు నిబద్ధత,దృఢ సంకల్పం,క్రమశిక్షణ లను అలవర్చుకోవాలని కోరారు.సమాజ రుగ్మతులపై నిరంతరం పోరాడిన సామాజిక విప్లవకారుడు రామోజీరావు అని తెలిపారు.అవనిగడ్డ శాసనసభ్యులు,మాజీ మంత్రివర్యులు,డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ ప్రసంగిస్తూ రామోజీ ఈనాడు,ఈటీవీల ద్వారా తెలుగు భాష ఉద్యమానికి ఎనలేని కృషి చేశారన్నారు.తెలుగు భాష మృతభాషగా మారుతున్న సమయంలో తెలుగు భాష వికాశానికి సర్వశక్తులు వినియోగించారన్నారు.కాంగ్రెస్ పార్టీ మీడియా కమిటీ చైర్మన్ డాక్టర్ యన్.తులసిరెడ్డి ప్రసంగిస్తూ రామోజీ నిరంతర శ్రమజీవి అని,స్వాప్నికుడని, ధన్యజీవి అని కొనియాడారు.పాడుతా తీయగా ప్రోగ్రామ్ ద్వారా వందలాది గాయకులను ప్రోత్సహించినారన్నారు.సభకు అధ్యక్షత వహించిన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ రామోజీ కుటుంబం 120 కోట్ల రూపాయల విరాళాలను అందించి ఆపద సమయాలలో ప్రజలను ఆదుకున్నారని గుర్తు చేశారు.25 వేల మందికి ప్రత్యక్షంగా మరో 25 వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించిన రామోజీ ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు.అన్నదాత పత్రిక ద్వారా రైతాంగానికి ఆధునిక పద్ధతులను నేర్పుతున్నారని,ప్రతిఘటన,మయూరి లాంటి సందేశాత్మకమైన చిత్రాలను అందించారన్నారు.మార్గదర్శి చిట్ ఫండ్స్ పై 2006 నుండి రాజకీయ పెద్దలు విష ప్రచారం చేసినా వాటన్నిటిని ఎదుర్కొన్న ధీశాలి రామోజీరావు అని తెలిపారు.1990 దశాబ్దంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమానికి,సారా వ్యతిరేక ఉద్యమానికి ఊతమిచ్చిన సామాజిక స్పృహ గల మహా మనిషి రామోజీ అని కొనియాడారు.శాసనమండలి సభ్యులు కే.ఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ రామోజీ తన తుది శ్వాస విడిచేవరకు ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి కృషి చేశారని గుర్తు చేశారు.ఈటీవీ యువ కార్యక్రమాలతో యువత నైపుణ్యాలను పెంపొందించడానికి,మార్గదర్శి కార్యక్రమం ద్వారా ప్రపంచంలోని మహనీయులను పరిచయం చేయడం అభినందనీయమన్నారు.ఈనాడు సంపాదకులు ఎం.నాగేశ్వరరావు ప్రసంగిస్తూ గత 35 సంవత్సరాలుగా రామోజీరావు గారితో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు.క్రమశిక్షణతో కూడిన రామోజీ జీవితం అందరికీ ఆదర్శంగా నిలిచిందని మనిషి ఎదుగుదలకు క్రమశిక్షణ,నిబద్ధత,ధైర్య సాహసాలు ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఠాగూర్ మెమోరియల్ థియేటర్ ట్రస్ట్ కార్యదర్శి పి.రామచంద్రరాజు, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్,గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గల్లా మాధవి,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ పి.కృష్ణయ్య,బిజెపి రాష్ట్ర మీడియా ఇన్చార్జి పాతూరి నాగభూషణం,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు వై.వెంకటేశ్వరరావు,మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్,సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు,హైకోర్టు న్యాయవాది పి.రవితేజ తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో రామోజీరావు జీవిత విశేషాలను ప్రతిబింబించే ఫోటో ఎగ్జిబిషన్ సభికులను ఆకట్టుకుంది.కార్యక్రమం ప్రారంభంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నిమిషం పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.రంగం రాజేష్ బృందం రామోజీరావు ప్రాముఖ్యతను వివరించే గేయాలను ఆలపించి సభికులను ఆలోచింపజేశారు.

## 10న ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర జరిగే ధర్నా జయప్రదం చేయండి




**బేతంచెర్ల, జులై 07(పీపుల్స్ మోటివేషన్):-**

ఆశా వర్కర్స్ కు కనీస వేతనం చెల్లించాలని, పనిభారం తగ్గించాలి,ప్రభుత్వ సెలవులు ఇవ్వాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం,సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ఈనెల 10 న ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ సమావేశం స్థానిక సిఐటియు ఆఫీసులో ఆశా వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షురాలు లావణ్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వై.ఎల్లయ్య పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు అని దీనిని ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని వారు అన్నారు. ఇతర సౌకర్యాలను గుర్తించాలని 62 సంవత్సరాల వయసు వచ్చేవరకు పని చేయించుకుని ఆశ వర్కర్స్ కు ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించకుండానే తొలగించడం సరైనది కాదని వారు అన్నారు. 62 సంవత్సరాల వయసు రిటైర్మెంట్ జీవో వర్తింపజేయాలని విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరియు అనారోగ్యంతో చాలామంది అర్ధాంతరంగా మరణిస్తున్నారని ప్రభుత్వం ఆశ వర్కర్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఆశ వర్కర్లకు రోజు విలేజ్ క్లినిక్ మరియు సచివాలయంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉండాలని క్లినిక్ లో క్లీన్ చేయించడం ఓపి వర్క్ మరియు అటెండర్ పనులు చేయించడంతోపాటు ఉదయం సాయంత్రం సంతకాలు చేయాలని అధికారులు చెప్పడం సరైనది కాదన్నారు. రికార్డ్స్ డబ్బులు పెట్టి కొన్నాలని సంబంధంలేని ఆన్లైన్ వర్కులు అన్నీ సొంత ఫోన్ ద్వారా చేయాలని వేధిస్తున్నారని వారు తెలిపారు. వీరికి సంబంధం లేని పనులు చేయించడం ఆపాలని, తదితర ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 10వ న జరిగే ధరను ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో సంధ్యారాణి,నాగేశ్వరిరామేశ్వరి,రామలక్ష్మి,రమణమ్మ,సరోజమ్మ, రాజమ్మ,ముని,ఉమామహేశ్వరి, రాధమ్మ,లక్ష్మీదేవి,మంజుల, విజయ చిత్ర కుమారి తదితరులు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ నగర్లో టిడిపి జెండా ఆవిష్కరణ

**కర్నూలు, జులై 07 (పీపుల్స్ మోటివేషన్):-**



కర్నూల్ నగరంలోని 43వ వార్డు ఇందిరా గాంధీ నగర్లో వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం పార్టీ కర్నూలు నగర అధ్యక్షుడు నాగరాజ్ యాదవ్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో భారీ విజయం సాధించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశాగా అడుగులు వేస్తున్నామన్నారు. కర్నూలు నగర అభివృద్ధి కోసం రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కె. ఏసన్న, వార్డు ఇంఛార్జీ, రాజశేఖర రెడ్డి, బూత్ ఇన్చార్జులు రాము, నాగేశ్వరరావు, ఆంజనేయులు, భాస్కర్, వీరన్న, రవికుమార్ రెడ్డి, నరేష్, ఈశ్వరయ్య, వెంకటేశ్వర చౌదరి, అశోక్ కుమార్, లలితమ్మ, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వీసీ పోస్టుల్లో 50% బీసీలను నియమించాలి


### జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు

**కరీంనగర్, జులై 07 (పీపుల్స్ మోటివేషన్):-**



చాకలి ఐలమ్మ విగ్రహం చౌరస్తా: ప్రస్తుతం జరగబోయే యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ నియామకాలలో 50% పోస్టులు బీసీలకు ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధానంగా జేఎన్ టీ యూ, ఉస్మానియా, పాలమూరు, శాతవాహన యూనివర్సిటీ లలో వీసీ పోస్టులతో పాటు హయ్యర్ ఏడ్యూకేషన్ కౌన్సిలర్ పోస్టులను కూడా బిసిలకు కేటాయించాలన్నారు. యూనివర్సిటిలలో దాదాపు 2,400 మంది ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, డైరెక్టర్ పోస్టులలో బీసీలకు 50% కోటా ఇవ్వాలని కోరారు. అన్ని బీసీ కులాలకు కారఫోరేషన్ లు ఏర్పాటు చేసి, పాలక మండలి వెంటనే ఏర్పాటు చెయాలన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు మోతే అభినయ్ కుమార్, సర్జన సాయిమనోజ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల సగర సేవా సంఘం నూతన అధ్యక్షుడిగా ఇమ్మడి అనిల్ కుమార్





**నంద్యాల, జులై 07 (పీపుల్స్ మోటివేషన):-**

నంద్యాల పట్టణంలో ఆదివారం సగర సేవా సంఘం నూతన కమిటీ సభ్యుల ఎన్నికల సమావేశం నిర్వహించారు. సగర సేవా సంఘం అధ్యక్షుడిగా ఇమ్మడి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, కోశాధికారిగా నంద్యాల వెంకటేశ్వర్లు, న్యాయ సలహాదారుడుగా చంద్రశేఖర్, వైద్య విభాగ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సురేష్ కుమార్, లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సగర సంగం నూతన అధ్యక్షుడు అనిల్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడ్డ కమిటీ సభ్యులు సోమవారం శ్రీ నాగుల కట్ట ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని సగర కులస్తులకు సేవ చేయడమే తమ అభిమతమని ఆయన అన్నారు. సగర సంగం తొలి కార్యక్రమం కృష్ణానగర్ గ్రామంలో డాక్టర్ ఇమ్మడి అపర్ణ సారధ్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం డాక్టర్ సాయి ప్రణీత్ మాట్లాడుతూ ఉదయానంద క్యాన్సర్ఆసుపత్రిలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని ఈ సదాఅవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు రోటరీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు డా. సాయి ప్రణీత్, రోటరీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, రోటరీ ప్రతినిధులు కైలాస్ నాద్ రెడ్డి ,బాలకృష్ణ, సాగర సంగం పెద్దలు నంద్యాల వెంకటసుబ్బయ్య, బాల వీరయ్య, సురేష్ కుమార్, లక్ష్మీనారాయణ, చింతా శ్రీనివాసులు, చిన్న పుల్లయ్య, జగన్నాథం, చిలకల సిద్దయ్య, వెంకటేశ్వర్లు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైయస్సార్ సిపి నాయకుడుని ఓదార్చి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే విరుపాక్షి జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు సత్యనారాయణమ్మ



**ఆలూరు, జూలై 07(పీపుల్స్ మోటివేషన్):-**

ఆదివారం ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం దౌల్తాపురం గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకుడు మేకల శేఖర్ అన్న ని గత నెల 14న తెలుగుదేశం పార్టీ నాయకులు దాడిలో తీవ్రంగా గాయపడ్డ శేఖన్న ని పార్టీ జిల్లా గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ అమ్మ గారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విరుపాక్షి చేతుల మీదుగా 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి పార్టీ తరఫున ఎల్లవేళలా మీకు అండదండగా ఉంటాం మీరు అధైర్య పడద్దండి మనకు జగన్మోహన్ రెడ్డి ఉన్నారు అన్ని నిశితంగా పరిశీలిస్తున్నారు రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డి గారు కూడా వచ్చి పరామర్శిస్తారు స్థానికంగా ఎమ్మెల్యే విరూపాక్షి గారు మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో ఉండే ప్రతి ఒక్క వైఎస్సార్సీపీ నాయకుడ్ని నేను కాపాడుకుంటా ఎవరైనా బరితెగించి భౌతిక దాడులకు దిగితే సహించే ప్రసక్తే లేదు పార్టీ కోసం పనిచేసిన వాళ్ళని పార్టీనే గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుంది మీరందరూ గట్టిగా పోరాటం చేయండి ప్రతి ఒక్క కార్యకర్త బాధ నేనున్నాను నేనువిన్నాను అని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**దేవనకొండ, జూలై 07 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు జెగ్గుల సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం మరియు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన కులాల ఉద్యమ రథసారథి భారత దేశ చరిత్రలో 30 సంవత్సరాలు ఎమ్మార్పీఎస్ పోరాటం తెలుగు నేల మీద ఈదుములోడిలో పుట్టిందని. మాదిగ దండోరా ఉద్యమం దేశంలో నూతన సామాజిక విప్లవాన్ని సృష్టించిందని అన్నారు. గత 30 సంవత్సరాలుగా ప్రజల విశ్వాసాన్ని ఆధార అభిమానాలను పొంది సుదీర్ఘకాలంగా నిలబడిన రాజకీయేతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని అన్నారు.అందరికన్నా అట్టడుగున ఉన్నవారికి న్యాయం చేకూరినప్పుడే రాజ్యాంగానికి ఒక అర్థం ఉంటుంది డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ స్ఫూర్తితో భారత దేశంలో మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణమాదిగ నేతృత్వంలో ఉద్భవించిన మహా ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం అని సామాజిక అస్తిత్వ ఉద్యమాల్లో దండోరా ఉద్యమం చారిత్రకమైనదని అన్నారు. మాదిగ మరియు ఉపకులాల్లో ఆత్మస్థైర్యం.ఆత్మగౌరవానికి నాంది పలికింది.అని అన్నారు మాదిగ, మాదిగ ఉపకులాలే కాకుండా దోపిడీకి. అణచివేతకు గురైన కులాల్లో కూడా పోరాట స్ఫూర్తిని నింపిన ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం అని అన్నారు.తదనంతరం యం ఆర్ పి ఎస్ జెండా ఎగరవేశరు అలాగే అంబేత్కర్ విగ్రహానికి పూలమాల వేశారు ఈ కార్యక్రమంలో ఎంఆర్పిస్ నాయకులు బంగి రంగన్న గద్దెరాళ్ల సూరి కొత్తపేట నరసింహులు దేవనకొండ నాగులు తదితరులు పాల్గొన్నారు.

## కన్సర్వేటివ్స్‌కు గట్టి ఎదురుదెబ్బ

లండన్: నయా ఉదారవాద విధానాలను ఉధృతంగా అమలు చేసిన కన్నసర్వేటివ్స్ పార్టీ రెండు వందల ఏళ్ల ఆ పార్టీ చరిత్రలోనే ఎన్నడూ లేనంత ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. గురువారం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఇంతవరకు వెల్లడైన ఫలితాలు, ఆధిక్యతలను బట్టి 650 స్థానాలున్న ప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ కామన్స్)లో లేబర్ పార్టీ 412 స్థానాలతో అఖండ విజయం సాధించగా, కన్సర్వేటివ్ పార్టీ (టోరీలు అని కూడా పిలుస్తారు) 121 స్థానాలతో విపత్కర ఓటమిని చవి చూసింది. లిబరల్ డెమొక్రాట్లు 71 స్థానాలు దక్కించుకున్నారు. స్కాట్లండ్ నేషనలిస్టు పార్టీ (ఎస్ఎన్ఎఫ్) తొమ్మిది స్థానాలు , ఎన్ ఎఫ్ ఏడు స్థానాలు సాధించాయి. ఇతరులు 28 స్థానాలు గెలుచుకున్నారు. లేబర్ పార్టీకి గతసారితో పోల్చితే 214 స్థానాలు అధికంగా వచ్చాయి. కన్సర్వేటివ్స్‌కు గతసారితో పోల్చితే 252 స్థానాలు తగ్గాయి. లిబరల్ డెమొక్రాట్స్‌కు గతసారితో పోల్చితే 63 సీట్లు అధికంగా వచ్చాయి.మొత్తం మీద బ్రిటిష్ ప్రజలు పద్నాలుగేళ్ల టోరీల ముదనష్టపు పాలనకు చరమగీతం పాడారు. లేబర్ పార్టీ ఎన్నికల చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా అసాధారణమైన విజయం సాధించింది. 'ఫస్ట్ పాస్ట్ ది పోస్ట్ ' పద్ధతిలో ఎన్నికల్లో లోపాన్ని ఈ ఎన్నికలు మరోసారి ఎత్తి చూపాయి. లేబర్ పార్టీకి లభించిన ఓట్ల శాతం కన్నా సీట్లు రెట్టింపు స్థాయిలో వచ్చాయి.

## క్రిస్టియన్ చర్చి నిర్మాణం కొరకు 50000 ఆర్థిక సహాయం చేసిన పల్లె దొడ్డి సర్పంచ్



**దేవనకొండ, జూలై 07 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండలంలోని పల్లెదొడ్డి గ్రామ నందు క్రిస్టియన్ చర్చి పై కప్పును నిర్మించుటకు గాను 50000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేసిన పల్లెదొడ్డి గ్రామని కి చెందిన వైసీపీ సర్పంచ్ తండ్రి ఉద్దే. చంద్రన్న గ్రామ పెద్దల సమక్షంలో అందచేయడం జరిగింది సంఘ కాపర్లు మాట్లాడుతు యాభై వేలు ఆర్థిక సహాయం చేసి చాలా గొప్ప మనసు చాటుకున్నారు అని వారి కి వారి కుటుంబ్బానికి దేవుడు సహాయ సహకారం ఉండాలి వారికి ఆయురారోగ్యాలు కలిగించాలని ఆ చర్చి పాస్టర్లు గ్రామ ప్రజలు కోరారు ఈ కార్యక్రమంలో పాస్టర్లు మరియు గ్రామ ప్రజలు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## హథ్రాస్ ఘటనపై తొలిసారి స్పందించిన భోలేబాబా..

మెయిన్‌పురి : హత్రాస్ తొక్కిసలాటలో 121 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు కారణమైన నారాయణ్ సకర్ హరి అలియాస్ భోలేబాబా గత నాలుగురోజులుగా పరారీలో ఉన్నాడు. అయితే ఈ ఘటనపై భోలేబాబా తొలిసారి స్పందించాడు. శనివారం ఈ ఘటనపై భోలేబాబా మీడియాతో మాట్లాడాడు. 'జులై 2న జరిగిన ఘటన చాలా వేదనకు గురిచేసింది. ఈ క్లిష్ట సమయంలో మాకు ఈ బాధను భరించే శక్తిని ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. ప్రభుత్వంపై, పాలనా యంత్రాంగంపై నమ్మకం ఉంచండి. కారక్రమంలో గందరగోళం సృష్టించిన వారిని విడిచిపెట్టరనే నమ్మకం నాకుంది. ఈ తోపులాటలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు, గాయపడిన వారికి సత్సంగ్ కమిటీ సభ్యులు సహాయం చేయమని నా న్యాయవాది ఎపి సింగ్ ద్వారా అభ్యర్థించాను' అని ఆయన అన్నారు. కాగా, హత్రాస్ జిల్లాలోని ఫూల్‌రారు గ్రామంలో జూలై 2న జరిగిన సత్సంగ్ కార్యక్రమానికి 80 వేలమందికి మాత్రమే అనుమతి ఉంది. కానీ దానికి రెట్టింపుగా దాదాపు రెండు లక్షలమందికిపైగా జనాలు తరలివచ్చారని పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇక ఈ ఘటనకు ప్రధాన నిందితుడిగా గుర్తించిన దేవ్‌ప్రకాష్ మధుకర్ శుక్రవారం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ముందు లొంగిపోయాడని ఉత్తరప్రదేశ్ పోలీసులు, భోలేబాబా న్యాయవాది ఎపి సింగ్ తెలిపారు.

## రోపా కర్నూలు జిల్లా అధ్యక్షులుగా చింతలపల్లి రామకృష్ణ ఏకగ్రీవం





**కర్నూలు, జులై 07 (పీపుల్స్ మోటివేషన్):-**

రోపా (బలిజ ఉద్యోగులు మరియు వృత్తి ఉద్యోగుల సంఘం), కర్నూలు జిల్లా అధ్యక్షులుగా ఈ రోజు రోపా కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో చింతలపల్లి రామకృష్ణ ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా చింతలపల్లి రామకృష్ణ మాట్లాడుతూ 2008వ సంవత్సరంలో ప్రారంభించిన ఈ సంస్థ ద్వారా తులసి రామచంద్ర ప్రభు ఆధ్వర్యంలో పేద బలిజ మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్స్ అందిస్తూ, బలిజ ఉద్యోగులు మరియు ఇతర వృత్తి పనులు చేసుకునే వారికి సహాయం చేయడం ద్వారా వేలాది మందికి గతంలో సహాయం చేయడం జరిగింది. అదే సాంప్రదాయం కొనసాగిస్తూ భవిష్యత్తులో బలిజ విద్యార్థి వసతి గృహం నిర్మించి పేద బలిజ విద్యార్థులకు సేవలు అందించేందుకు కృషి చేస్తామని, అంతేకాకుండా 2018వ సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మంజూరైన కాపు భవన్ నిర్మాణం కోసం కూడా కృషి చేస్తానని చెప్పారు. ఆదివారం జరిగిన ఎన్నికల కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా రిటైర్డ్ లెక్చరర్ బాలరాజు, కాపు, బలిజ ఉద్యోగ సంఘం రాష్ట్ర కార్యదర్శి మరియు కర్నూలు జిల్లా బలిజ సంఘం అధ్యక్షులు కోనేటి చంద్రబాబు, రోపా అధ్యక్షులు డాక్టర్ కొట్టే చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి గన్నపురెడ్డి శ్రీనివాస రావు, ట్రెజరర్ టి. గోపాల్, కాపు సంక్షేమ సేన రాష్ట్ర కన్వీనర్ కోనేటి వెంకటేశ్వర్లు, కాపు సంక్షేమ సేన నంద్యాల జిల్లా అధ్యక్షులు దంతెల రమణ, ఇంపాక్ట్ కన్వీనర్ మరియు ఎక్సెల్ అకాడమీ డైరెక్టర్ గోపీనాథ్, కాప్స్ రాక్స్ అడ్మిన్స్ శైలేష్, పెద్ద స్వామి, రోపా మాజీ అధ్యక్షులు బివి శ్రీనివాస రావు, రోపా మాజీ ప్రధాన కార్యదర్శి మలిశెట్టి దివాకర్ రావు, సభ్యులు కె గురు ప్రసాద్, యల్ఐసి మధుసూదనరావు, సివి శ్రీనివాస్, అమరం నరసింహా రెడ్డి, శ్రీనివాస్, గిరి బాబు, కొణిదెల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటన్ ఆర్థిక మంత్రిగా రేచెల్ రీవ్స్..

బ్రిటన్ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం లేబర్ పార్టీ నేత కీర్ స్టార్మర్ ప్రధానిగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఆయన నియామాకానికి కింగ్ చార్లెస్-3 సైతం ఆమోదం తెలిపారు.దీంతో ఆయన వెంటనే తన పని ప్రారంభించారు. పీఎంగా నియామకమైన కాసేపటికే మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. అంతేగాక కేబినెట్ కూర్పులో సంచలన నిర్ణయాలు తీసుకున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## ప్రెగ్నెన్సీపై బాలీవుడ్ నటి రియాక్షన్..!



బాలీవుడ్ నటి సోనాక్షి సింహం గురించి ప్రత్యేకంగా పరిశ్రమ అవసరం లేదు. ఈ ముద్దుగుమ్మ తాజాగా ప్రెగ్నెంట్ అంటూ వార్తలు వినిపిస్తున్నాయి. గత నెల 23ని పెళ్లి చేసుకున్న ఏమే గర్భం దాల్చినట్లు రెండు మూడు రోజులుగా జోరుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే దీనిపై ఆమె సరదాగా చేసిన కామెంట్స్ ఈ వార్తల కంటే వైరల్ అవుతున్నాయి. ఈమధ్య ఆమె టైమ్స్ నౌ తో మాట్లాడుతూ తన ప్రెగ్నెన్సీ పుకార్లపై రియాక్ట్ అయ్యింది. సోనాక్షి సింహ జూన్ 23న తన లాంగ్ టైం బాయ్ ఫ్రెండ్ జహీర్ ను పెళ్లి చేసుకోండి. అయితే ఆ వెంటనే ఈ జంట హాస్పిటల్ కు వెళ్ళింది. దీంతో సోనాక్షి అప్పుడే ప్రెగ్నెంట్ అంటూ పుకార్లు మొదలయ్యాయి. వీటిపై తాజాగా టైమ్స్ నౌ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పందించింది సోనాక్షి. ఈమె మాట్లాడుతూ.." జీవితం ఇంతకంటే గొప్పగా ఉండదు . నా పెళ్ళిలో విశేషం ఏమిటంటే జీవితంలో పెద్ద మారుపేమి రాలేదు. పెళ్లికి ముందు కూడా నా జీవితం ఎంతో బాగుండేది . ఇప్పుడు మళ్లీ అందులోకే తిరిగి వచ్చాను. మళ్లీ షూటింగ్ లు మొదలుపెట్టడం సంతోషంగా ఉంది. ఒకే ఒక్క మార్పు ఏంటంటే .. ఇప్పటి నుంచి మేము హాస్పిటల్ కి వెళ్ళలేము. ఎందుకంటే అక్కడికి వెళ్తే చాలు నేను ప్రెగ్నెంట్ అని అందరూ అనుకుంటున్నారు " అంటూ సోనాక్షి ఫన్నీగా రియాక్ట్ అయింది . ప్రెసెంట్ సోనాక్షి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి . సోనాక్షి సిన్హా, జహీర్ ఏడేళ్ల డేటింగ్ తరువాత జూన్ 23వ తారీఖున పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ముస్లింను పెళ్లి చేసుకోవడంపై కూడా సోనాక్షి పై విపరీతమైన ట్రోలింగ్ జరిగింది. అయితే ప్రేమే పెద్ద మతం అంటూ ఆ ట్రోలింగ్ను ఆమె తిప్పి కొట్టింది. జహీర్ కూడా ఓ నటుడే. సోనాక్షి తో కలిసి అతడు డబుల్ ఎక్సెఎల్ మూవీలో నటించాడు.

## ఉమ్మడి కుటుంబం నేపథ్యంలో..




షెరాజ్ మెహ్ది దర్శకత్వంలో రూపొందిన కొత్త సినిమా 'పౌరుషం – ది మ్యాన్‌హుడ్'. యువిటీ హాలీవుడ్ స్టూడియోస్ (యూఎస్ఏ), శ్రేయ ప్రొడక్షన్స్ బ్యానర్‌లపై అశోక్ ఖుల్లార్, దేవేంద్ర నేగి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఓ వైపు షూటింగ్ చేస్తూనే, మరోవైపు జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు మేకర్స్. ఇందులో భాగంగా తాజాగా చిత్ర ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ఈ ట్రైలర్ రిలీజ్ వేడుకలో డాక్టర్ ఒలంపియా ఏ.జెలినీ, హాలీవుడ్ హీరోయిన్, సింగర్ ల్యూబా పామ్, అంబర్ మార్టినేజ్, సాగే, హాలీవుడ్ లక్స్ ఏంజెల్స్ స్టూడియోస్ కో– ప్రొడ్యూసర్ లెన్నీ విటుల్లి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఉమ్మడి కుటుంబంలో ఎదురయ్యే సవాళ్లు, పాత సంప్రదాయాలను ప్రశ్నించేలా ఉంది?, యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్ రెండూ ఉంటాయని ట్రైలర్ ద్వారా స్పష్టం చేశారు మేకర్స్. నేటి సమాజాన్ని ఆకర్షించే సన్నివేశాలతో కట్ చేసిన ఈ ట్రైలర్ సినిమాపై ఆసక్తి పెంచేసింది. సౌండ్‌ట్రాక్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్న ఈ చిత్రంలో సుమన్ తల్వార్, మేకా రామకృష్ణ, షెరాజ్, అశోక్ ఖుల్లార్, ఆమని, గీతా రెడ్డి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: షెరాజ్ మెహ్ది, డిఓపీ: కావేటి ప్రవీణ్.



## అంజలిని వేశ్యగా మారుస్తున్న టాలీవుడ్..!

తెలుగు అమ్మాయి అంజలి ఫోటో సినిమాతో తెరంగేట్రం చేయగా ఆ తర్వాత కోలీవుడ్ చెక్కేసి అక్కడ మంచి క్రేజ్ తెచ్చుకుంది. తమిళంలో గుర్తింపు తెచ్చుకున్నాక తెలుగు తెరకు మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చింది.సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాతో ఆడియన్స్ కు దగ్గరైన అంజలి ఆ తర్వాత తన మార్క్ పాత్రలతో అలరిస్తూ వస్తుంది. ఇక ఈమధ్య అంజలి వేశ్య పాత్రలు కూడా చేస్తుంది. విశ్వక్ సేన్ నటించిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో అంజలి చేసిన పాత్రకు బాగానే క్రేజ్ తెచ్చుకుంది. అంజలిని ఇలా ఎప్పుడు చూడలేదని ఆమె ఫ్యాన్స్ చెప్పుకొచ్చారు. ఐతే గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి తర్వాత మరోసారి వేశ్య పాత్రలో అంజలి నటిస్తుంది. ఐతే ఈసారి సినిమా కోసం కాదు వెబ్ సీరీస్ కోసమని తెలుస్తుంది. అంజలి లీడ్ రోల్ లో బహిష్కరణ అనే సినిమా వస్తుంది. ఈ సీరీస్ ను ముఖేష్ ప్రజాపతి డైరెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమాలో అంజలి వేశ్యగా నటిస్తుంది. సీరీస్ కు సంబంధించిన పోస్టర్ తో సర్ ప్రైజ్ చేశారు మేకర్స్. మరి ఈ సీరీస్ లో అంజలి ఎలా ప్రేక్షకులను అలరిస్తుంది అన్నది చూడాలి. ఐతే అంజలి ఒకప్పుడు హోంలీ పాత్రలు చేస్తూ అలరించేది ఇప్పుడు ఆమెకు వేశ్య పాత్రలు ఇస్తూ వస్తున్నారు.



## హాస్యభరిత వ్యంగ్య చిత్రం

టైటిల్‌తోనే అందరినీ ఆకర్షిస్తోన్న సెటైరికల్ ఫన్నీ ఎంటర్టైనర్ 'పైలం పిలగా'. వ్యవసాయం చేస్తే కడుపు నిండుతుంది కానీ కోట్లు కూడబెట్టలేమని బలంగా నమ్మిన ఓ యువకుడికి అనుకోకుండా సొంతూళ్లోనే కోట్ల రూపాయల బిజినెస్ చేసుకునే అవకాశం దొరుకుతుంది. కానీ పద్మవ్యూహం లాంటి బ్యూరోక్రసీ వలలో చిక్కుకుని ఎలాంటి అవస్థలు పడ్డాడు?, చివరకు ఏం చేసాడు? తెలంగాణ నేపథ్యంలో సాగే హాస్యభరిత వ్యంగ్య చిత్రమిది. 'పిల్లా పిలగాడు' వెబ్ సిరీస్ ఫేమ్ సాయి తేజ కల్వకోట, పుష్ప సినిమా ఫేమ్ పావని కరణం జంటగా నటించారు. అగ్రతారలతో 100కి పైగా యాడ్ ఫిల్మ్ చేసిన ఆనంద్ గుర్రం దర్శకత్వంలో ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమాలోని 'సోడు సోడు నొక్కమే నీ సోకు' అనే పాటను డైరెక్టర్ శేఖర్ కమ్ముల రిలీజ్ చేశారు. ఎన్నో సెన్సేషనల్ సాంగ్స్ అందించిన యశ్వంత్ నాగ్, రామ్ మిర్యాల, ఆనంద్ గుర్రం కాంబినేషన్‌లో వస్తోన్న ఈ పాట గురించి డైరెక్టర్ శేఖర్ కమ్ముల మాట్లాడుతూ,'మంచి సాహిత్యానికి మంచి ట్యూన్ తోడైతే ఆ పాటలు ఎవర్ గ్రీన్‌గా నిలిచిపోతాయి. అలాంటి మంచి పాటల్లో ఈ పాట కచ్చితంగా ఉంటుందని ఆశిస్తున్నాను. పాటతో పాటు సినిమా కూడా విజయవంతం కావాలని కోరుకుకుంటున్నా' అని అన్నారు. 'కంటెంట్ ఓరియెంటెడ్ కాన్సెప్ట్‌తో వస్తున్న మమ్మల్ని ప్రోత్సహిస్తున్న శేఖర్ కమ్ములకి ధన్యవాదాలు' అని ప్రొడ్యూసర్ రామకృష్ణ బొదుల చెప్పారు. హ్యాపీ హార్స్ ఫిలిమ్స్ బ్యానర్ పై రామకృష్ణబొద్దుల, ఎస్.కే.శ్రీనివాస్ ఈచిత్రాన్ని నిర్మించారు.

## ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్




సాయికుమార్ మరో ఫెరోషియస్ పాత్రతో ఆడియన్స్‌ను సర్‌ప్రైజ్ చెయ్యబోతున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'ప్రణయగోదారి'. ఇందులో పెదకాపు అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. పిఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో హాస్యనటుడు అలీ కుటుంబానికి చెందిన సదన్ హీరోగా నటిస్తున్నారు. ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా నటిస్తోంది. సునీల్ రావినూతల ముఖ్య పాత్రలో నటిసున్నారు. పిఎల్‌వి క్రియేషన్స్‌పై పారమళ్ళ లింగయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సాయికుమార్ లుక్ పోస్టర్‌ను శుక్రవారం తెలంగాణ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'మా మునుగోడు ప్రాంతానికి చెందిన పారుమళ్ళ లింగయ్య ఇలాంటి మంచి సినిమాను నిర్మించినందుకు అభినందనలు. ఆయనకు నా సహకారం ఎప్పుడూ ఉంటుంది. ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణతో మంచి విజయం సాధించాలని ఆశిస్తున్నాను' అని అన్నారు. దర్శక, నిర్మాతలు మాట్లాడుతూ, 'ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా అన్ని వర్గాల వారిని అలరిస్తుంది. టైటిల్‌కి తగ్గట్టుగా నేచురల్ లొకేషన్స్‌లో చిత్రీకరణ చేస్తున్నాం. గోదారి అందాలు, అక్కడి ప్రజల జీవన విధానాలు చిత్రంలో కనిపిస్తాయి. అతి త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం' అని చెప్పారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com